
# ఎందరో మహావక్తలు — అందరికి....




పి. ఆదిలక్ష్మి వీరన్న

సాధారణంగా అందరూ సభలకు వెళ్తూ వుంటారు. ఉపన్యాసాలనేవి వింటూ వుంటారు. మరికొందరు ఉపన్యాసాలను ఇవ్వటానికి వెళ్తూ వుంటారు.

అలాంటప్పుడు కొందరు మాట్లాడతూనే అదో భయానికి గురియై తడబాటు పడుతూ వుంటారు. అటువంటివారికీ. తక్కిన వారికీ కూడా నే చెప్పేదేమంటే మీరు ఏమాత్రము భయపడ నవసరము లేదూ, చెప్పాలనుకున్నది తప్పో ఒప్పో లైనా నిర్భయంగా తక్కువ వ్యవధిలో చెప్పి ధైర్యంగా దిగిరండి, అని.

ఒకాయన తన ఉపన్యాసంలో "మీరు కానివ్వండీ, నేను కానివ్వండీ, మరెవరైనా కానివ్వండీ, బస్సులో కానివ్వండీ, విమానంలో కానివ్వండీ, రైలులో కానివ్వండీ. రిక్షాలో కానివ్వండీ, వెళ్ళేటప్పుడు కానివ్వండీ, వచ్చేటప్పుడు కానివ్వండీ, మంచి సభ్యత మాపాలి" అన్నాడు ఒక్క వాక్యం పూర్తి చేసేసరికి ఇదే ఏమి, కానీలో అడుగుతున్నాడు కదా తన ఉపన్యాసంలో అని పానీపాసం అని ఒక పది పైసలు చేతిలో పెట్టినా ఆయన "కానివ్వండీ"ని వదలనే వదలడు.

మరొక ధోరణి "మీరు పిలిచారు. ఆనందంగా వచ్చాను. మీరూ వచ్చారు. అందరూ కూర్చున్నారు. మంచి మైకు పెట్టారు, చాలా కొత్తరకంగా వుంది కూడా! వేదిక పైన వారికి అందమైన దండలు వేశారు. ఆడవారు వచ్చారు. రంగు రంగు చీరలతో సభంతా రంగులు మయం చేశారు. పైన కట్టిన రంగు కాగితాలు...' అంటూ అందరికీ తెలిసిన, కళ్ళ ముందువున్న వస్తువుల వర్ణనే. మరో సందర్భంలో మనం పాపం! అనాల్సింది మాట్లాడే ఆయనను కాదు వినే శ్రోతలను. ఆయన 10 నిముషాలో మాట్లాడవలసినప్పుడు ఎనిమిది గంటలకు మైకు పట్టుకొని తొమ్మిది గంటలకు వదిలితే పాపం! పట్టుకున్న మైకు వదిలితే మరి అదెక్కడికైనా నడచి పోతుందనిభయమేమో!

మైక్ అంటే జ్ఞాపకం వచ్చింది, కొంత మంది మాట్లాడేప్పుడు మైక్ స్టాండ్‌ను పట్టుకుంటేనే కానీ నోట్లోంచి మాట ఊడిపడదు!

మరో రకం వారు ఒక మాట చెప్తూ ఒక చెయ్యి వూపటం, రెండో మాటకు రెండో చెయ్యి ఎత్తడం, మూడో మాటకు కుడి ప్రక్కకు వంగడం నాల్గో మాటకు ఎడం ప్రక్కకు వంగడం, ఇదో దానికి తల ఎగరేయడం, ఆరో మాటకు దిక్కులు చూడడం, ఇలా వారి నోటితో పాటూ సర్వావయవాలూ సహకరించనిదే, ఒక్క వాక్యం పూర్తవదు. మరో రకం వారికి వారి ఉపన్యాసం జరుగుతున్నంతసేపూ రుబ్బురాయిలా తలను అదే పనిగా తిప్పుతూ మాట్లాడనిదే ప్రసంగం పూర్తికాదు.

మరోరకం వక్త మాటమాటకూ బల్ల గుద్ది ఉపన్యసిస్తూ వుంటాడు. "నేను చెప్పదా మనుకున్న విషయాలలో కొన్ని ఇప్పుడే నా ముందే పెద్దలు చెప్పేశారు. తక్కిన వాటిని పూజ్యులైన మిగిలిన వారు చెప్తారు. కనుక వారికా అవకాశమిస్తూ నే నెక్కువసమయం తీసుకోవడం భావ్యం కాదని తలుస్తూ ఇంతటితో విరమిస్తున్నాను" అనేవాంవాళ్ళూ వున్నారు.

కొంతమంది బహుభాషాకోవిదులు వేదిక నెక్కినప్పుడు వారు ఇంగ్లీషులో మొదలు పెట్టి, మధ్యలో తెలుగులోకి దిగిపోయి, అకస్మాత్తుగా అరవంలో ఓ రెండు ముక్కలు చెప్పి, వారు ప్రక్క రాష్ట్రంలో ఇలా అంటూ వుంటారు ఇదే విషయానికి అని మరాఠీలోనూ కన్నడంలోనూ కూడా ఇదే అంటూ హిందీలో ముగిస్తారు, మధ్యలో ఏ రి నాలుగు భాషల ముక్కలనూ మిశ్రమం చేసి కలగాపులగంగా.

ఇంకో తరగతి వారు ఒకే మాటని రెండు మూడు పర్యాయాలు రిపీట్ చేయందే ముందుకు నడవలేరు కుంటిస్తు అంలా: "ఇంతమంది పెద్దల సమక్షంలో, మీరందరి సమక్షంలో ఈ పచ్చని మైదానంలో కూర్చున్న మీలో. ఇంత పెద్ద పచ్చ మైదా

ప్రముఖ చలనచిత్ర
కథారచయిత, దర్శకులు
శ్రీ దాసరి
నారాయణరావు
'స్నేహ'కై
ప్రత్యేకంగా వ్రాస్తున్న సీరియల్
చిన్నినవలలు కథలు
కార్టూన్లు కవితలు
బాలలకు ప్రత్యేక
అనుబంధాలతో
త్వరలో
మీ యింటికి
మరో బంధువు!
స్నేహ
సకుటుంబ
మాసపత్రిక
గాంధీనగరం,
విజయవాడ-520003

## ఎందరో మహావక్తలు అందరికీ...

నముతో కూర్చున్న మీతో ఇలా నేను మాట్లాడటం నాకెంతో నాకెంతో సంతోషం కలిగిస్తుందో మీలో చెప్పనూ, చెప్పలేను! మీ మాట వినమూ, వినలేను!"

ఇంకోరకం మహావక్తలున్నారు. వీరేమో తమకు అన్ని విషయాలు సమగ్రంగా తెలుసనో లేక తమకు మరో అవకాశం అలాంటిది రాదనే పదుద్దేశమో కానీ, ప్రసంగం మొదలు పెట్టిన మూడు నిమిషాలలోనే అసలు టాపిక్ వదిలేసి అలా అలా గొలుసులా ధారాళంగా ఉపన్యసిస్తూ వుంటారు "మహాజనులారా, నాకు వేసిన ఈ పూలదండ ఎంతో బావున్నది. అలాంటి పూలు ఎక్కువగా పండించాలంటే కృత్రిమ ఎరువులు వేయాలి. ఎరువుల కిప్పుడు కొరతేంలేదనటానికి ఉదాహరణ మన భారతదేశంలో ఇప్పుడు కొత్తగా రాబోయే ఫేక్టరీల సంఖ్య చూడండి ఎన్నివున్నాయో.... ఇలా ఎన్ని గంటలైనా మాట్లాడగలరా మహానుభావులువినితట్టుకునే ఓపికమనకుండాలి గాని.

మరోరకం వారున్నారు. వారేమో ఇంటి దగ్గిర కష్టపడి రాసుకొచ్చిందల్లా గడగడా చదువుతూ మధ్య మధ్యలో కారే చెమటల్ని కర్చీఫ్‌తో అద్దుకుంటూ కాస్సేపు ఆ కర్చీఫ్ నాలుగు జేబుల్లో ఏ జేబులో పెట్టుకున్నారో వెతుక్కున జ్ఞాపకంరాక దానిని వెతుక్కునే ప్రయత్నంలో బంగారుపడి ఎలాగో ఐయిందనిపించేసి గాని దిగరు స్టేజీ.

మరో రకంవారు స్టేజ్ ఎక్కగానే తమ ఎత్తుకు మైకుని అడ్జెస్టు చేయించుకొని, రెండు మూడు చిటికెలు వేయడం కానిచ్చి ఒకసారి గట్టిగా గొంతు సవరించి లేదా సకిలించి తర్వాత దృష్టి సారించి ప్రేక్షకులలో తన వారిని వెతుక్కొని, వారివైపోక చిరునవ్వు చిందించి ఆ తర్వాత తెల్లని నైలాన్ రాలు కొంచెం లూజ్ చేసుకొని, మెల్లగా పెంటు జేబుల్ని తడుముకొని (మధ్యలో అవసరానికి కావలిసొస్తే అడుక్కుంటుందని రాసుకొచ్చిన కాగితం ముక్కల భద్రతను చూసుకోవడం అది.) అప్పుడు అధ్యక్షుల వారివైపు మొదలు పెట్టి మంటూనా అన్నట్టుగా చూచి ఆ తర్వాత మొదలు గుర్తుకు రాక నానా తంటాలు పడేవారూ వున్నారండోయ్.

ఒక తరహావారు తమకు వచ్చిన గంభీర పదములన్నింటినీ ఉపన్యాసంలో ఇరికించివేసి ప్రేక్షక సమూహాన్ని బెదరగొడుతూ వుంటే, మరో తరహా ఉత్కంఠభరితంగా వారేమో బాగా ఉద్రేకంలో వూగిపోతూ గట్టిగా అరచి మైకు పగిలి కొట్టేస్తారు వెనకవారికి అవకాశం లేకుండా. మరో రకం వారు స్కూలులో పసిపిల్లలు పాఠం చదివినట్లుగా "అతడు వెళ్లెను ఆమె వచ్చెను." అంటూ ఒట్టి పాఠం వల్లె వేస్తుంటారు మరి కొందరు మధ్యలో అర్థంలేని విరుపులతో "రాముని తోక పిన రండయితే, మంచి చుట్ట-రికం వదల కూడదు." ఐతే, కొందరు భాషా పదాలు అర్థంతెలియకుండానే భాషాగాంభీర్యం కోసం వాడగా వ్యతిరేకార్థాలు కూడా రావచ్చు.

మరి కొందరు ఏకధాటిగా ఉపన్యసిస్తారు కానీ వారు వత్తులు దీర్ఘాలు సరదాగానో సహజంగానో పలకరు. అలాంటప్పుడు ఇవరం సవరమైతే, భారత కాస్త బరత కాదు, ఖరము కాస్త కరమున్నా పెళ్ళి కాస్త పిల్లి కూర్చుంటాయి. అందు నేత కాస్త శ్రద్ధ చూపితే శబ్దమూ శ్రావ్యసికీగల నేదా చక్కగా తెలుస్తుందని మనవి.

ఇంక ఇలా చెప్తుకుపోతుంటేనా నీ ఉపన్యాసానికి అంతేం లేదా? అయ్? అని కోప్పడబోకండి. నేను చెప్పే ఆఖరి ఆ ఒక్క మాట ఏమిటంటే మీరు కొంచెం భయస్థులైతే మీరు చెప్పే విషయాన్ని సూటిగా మృదుపదాలతో అక్కడక్కడ ఆపి కొంచెం దిగ్గరగా చెప్పండి (కాగితంపై వ్రాసుకొని ఇది చదివినా పర్వాలేదు).

మీరే గనుక నాగ్గాటి కలవారైతే, మీరు చెప్పాలను కున్న విషయాన్ని అందమైన వివరణలు అక్కడక్కడ చేర్చి, మంచి భాషలో (తేలికగా అర్థమయేలావుంటే మంచిది.) చక్కగా విడిబడి, సరదాగా కాలపరిమితి గుర్తుంచుకుని చెప్పొచ్చండి. ●

త్వరలో
ప్రముఖ రచయిత్రి
సీరియల్